# POLICE SUB – INSPECTORS

## PAPER – IV (GENERAL STUDIES)

## PREVIOUS PAPER – 2007

**Time: 3 Hrs** **Marks: 200**

**1.** మంచు కరగడాన్ని పీడనం ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

1) పీడనం పెరగడం వల్ల పెరుగుతుంది
2) పీడనం పెరగడం వల్ల తగ్గుతుంది
3) పీడన క్షయకరణం వల్ల పెరుగుతుంది
4) పీడనంతో సంబంధం లేదు

**2.** కిందివాటిలో ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఉన్న దేశం?

1) లీచెటెన్‌స్టీన్ 2) తైవాన్ 3) ట్రాన్స్‌కీ 4) ఏదీకాదు

**3.** కిందివారిలో ఎవరిని పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టకుండానే పదవి నుంచి తొలగించవచ్చు?

1) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG)
2) సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధిపతి
3) సభ్యుడు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ కమిషన్ (Member, UPSC)
4) అత్యున్నత న్యాయస్థాన న్యాయాధిపతి

**4.** కొమగట మారు అంటే?

1) తైవాన్‌లోని ఒక విప్లవాత్మక పక్షం
2) చైనాలో రైతు కమ్యూనిస్టు నాయకుడు
3) కెనడాకు సముద్ర ప్రయాణం చేసిన ఒక సాయుధ నౌక
4) మావో–సె–టుంగ్ తన దీర్ఘయాత్రను ప్రారంభించిన చైనా గ్రామం

**5.** 'ఇన్ ద లైన్ ఆఫ్ ఫైర్' పుస్తక రచయిత?

1) జశ్వంత్ సింగ్
2) జనరల్ కె.వి. కృష్ణారావు
3) పర్వేజ్ ముషారఫ్
4) కొలిన్ పావెల్

**6.** ఇంటర్‌పోల్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) జెనీవా 2) లయోన్స్ 3) లండన్ 4) న్యూయార్క్

**7.** కిందివాటిలో దక్షిణ ధ్రువానికి అతి దగ్గరగా ఉన్న దేశం?

1) న్యూజిలాండ్ 2) చిలీ 3) ఉరుగ్వే 4) ఆస్ట్రేలియా

**8.** బారోమీటర్ రీడింగ్ అకస్మాత్తుగా తగ్గడం దేన్ని సూచిస్తుంది?

1) తుపాను వాతావరణం
2) నిశ్చల వాతావరణం
3) చల్లని, అనార్ద్ర వాతావరణం
4) వేడి, ప్రకాశమైన వాతావరణం

**9.** 2006 సంవత్సరానికిగాను ఇందిరాగాంధీ శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి పురస్కారానికి ఎవరిని ఎంపిక చేశారు?

1) హమీద్ కర్జాయ్
2) జూలియస్ నైరేరే
3) వంగరి మాతాయ్
4) అరవింద్ కేజ్రీవాల్

www.eenadupratibha.net

**10.** ముల్ల పెరియార్ ఆనకట్ట ఏ రాష్ట్రంలో ఉంది?

1) తమిళనాడు 2) కర్ణాటక 3) కేరళ 4) ఏదికాదు

**11.** అథ్లెట్స్ ఫుట్ దేని వల్ల వ్యాపిస్తుంది?

1) బాక్టీరియా 2) ఫంగస్ 3) వైరస్ 4) ఆల్గే

**12.** కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (CSIR) డైరెక్టర్ జనరల్ ఎవరు?

1) డా. ఆర్. ఎ. మషేల్కర్ 2) డా. ఏకే శ్రీవాత్సవ

3) డా. ప్రకాష్ 4) డా. వైకే అలగ్

**13.** కిందివాటిలో రాజ్యాంగ సంస్థ ఏది?

1) ప్రణాళికా సంఘం 2) జాతీయ అభివృద్ధి మండలి

3) ఆర్థిక కమిషన్ 4) జాతీయ మానవ హక్కుల కమిషన్

**14.** భారత రాజ్యాంగానికి ఇప్పటివరకు ఎన్ని షెడ్యూల్స్‌ను కలిపారు?

1) 1 2) 2 3) 3 4) 4

**15.** హాప్‌మాన్ కప్పు ఏ క్రీడకు సంబంధించింది?

1) గోల్ఫ్ 2) షటిల్(బ్యాడ్మింటన్) 3) టెన్నిస్ 4) స్నూకర్

**16.** ఇటీవల భారత్‌ను సందర్శించిన చైనా రాష్ట్రపతి ఎవరు?

1) వెన్ జియా బో 2) హూ జింటావో 3) చెన్ హు తావో 4) ఎవరూకాదు

**17.** క్యాలెండర్ సంవత్సరంలో 8 టెస్ట్ సెంచరీలను స్కోర్ చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన క్రికెటర్ ఎవరు?

1) రికీ పాంటింగ్ 2) మహమ్మద్ యూసఫ్ 3) వివ్ రిచర్డ్స్ 4) మాథ్యూ హెడెన్

**18.** ఏ నిబంధన ప్రకారం భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కులు మన దేశ పౌరులతో పాటు ఇతరులకు కూడా వర్తిస్తాయి?

1) 14 2) 15 3) 16 4) 19

**19.** భారతదేశ రాజ్యాంగం ప్రవేశికను ఇప్పటివరకు ఎన్నిసార్లు సవరించారు?

1) 1 2) 2 3) 3 4) 4

**20.** భారతదేశపు మొదటి ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ ఏది?

1) ధృవ 2) కామిని 3) పూర్ణిమ 4) వశిష్ట

**21.** కిందివాటిలో అధికార హోదా అవరోహణ క్రమంలో సరైంది?

1) భారతదేశ అటార్నీ జనరల్ – సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధిపతులు – పార్లమెంటు సభ్యులు – రాజ్యసభ ఉపాధ్యక్షుడు

2) సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధిపతులు – రాజ్యసభ ఉపాధ్యక్షుడు – భారతదేశ అటార్నీ జనరల్ – పార్లమెంటు సభ్యులు

3) భారతదేశ అటార్నీ జనరల్ – రాజ్యసభ ఉపాధ్యక్షుడు – సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధిపతులు – పార్లమెంటు సభ్యులు

4) సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధిపతులు – భారత అటార్నీ జనరల్ – రాజ్యసభ ఉపాధ్యక్షుడు – పార్లమెంటు సభ్యులు

**22.** 18 క్యారెట్ల బంగారంలో ఉండేవి?

1) 82 భాగాలు బంగారం, 18 భాగాలు ఇతర లోహాలు

2) 18 భాగాలు బంగారం, 82 భాగాలు ఇతర లోహాలు

3) 18 భాగాలు బంగారం, 6 భాగాలు ఇతర లోహాలు

4) 9 భాగాలు బంగారం, 15 భాగాలు ఇతర లోహాలు

23. శ్రీనాథుడు ఎవరి ఆస్థాన కవి?

1) పోతరెడ్డి
2) పెద కోమటి వెంకటరెడ్డి
3) ప్రోలయ వేమారెడ్డి
4) కాటయ వేమారెడ్డి

24. కిందివాటిలో టపాకాయలకు రంగునిచ్చే మూలకాలు?

1) జింక్, సల్ఫర్
2) పొటాషియం, మెర్క్యురీ
3) స్ట్రాన్షియం, బేరియం
4) క్రోమియం, నికెల్

25. అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ ఏ అమెరికా రాష్ట్రానికి చెందినవాడు?

1) కాలిఫోర్నియా
2) టెక్సాస్
3) వర్జీనియా
4) ఫ్లోరిడా

**(ప్రశ్నలు: 26 – 32): కిందివాటిలో భిన్నమైంది.**

26. 1) ముద్రణ యంత్రం – గుటెన్ బర్గ్
2) నీటిఆవిరి ఇంజిన్ – న్యూటన్
3) దూరదర్శిని – జేఎల్ బయర్డ్
4) టెలిఫోన్ – గ్రహంబెల్

27. 1) మడగాస్కర్
2) ఇటలీ
3) శ్రీలంక
4) ఐస్‌ల్యాండ్

28. 1) గోదావరి – శబరి
2) కృష్ణ – తుంగభద్ర
3) ఇండస్ – చీనాబ్
4) గంగా – బియాస్

29. 1) ఆస్కార్బిక్ ఆమ్లం – స్కర్వీ
2) నియాసిన్ – రికెట్స్
3) థయమిన్ – బెరిబెరి
4) సయానోకోబాలమిన్ – ప్రమాదకరమైన రక్తహీనత

30. 1) మెట్టూరు – కావేరి
2) ఆల్మట్టి – కృష్ణ
3) గాంధీ సాగర్ – చంబల్
4) సర్దార్ సరోవర్ – తపతి

31. 1) ఫారడే – విద్యుత్ విశ్లేషణ
2) మాక్స్‌వెల్ – విద్యుదయస్కాంత సిద్ధాంతం
3) హైగన్ – తరంగ సిద్ధాంతం
4) ఐన్‌స్టీన్ – క్వాంటం సిద్ధాంతం

32. 1) ఆర్గాన్
2) బోరాన్
3) క్రిప్టాన్
4) నియాన్

33. కిందివారిలో బుకర్ ప్రైజ్ పొందని రచయిత?

1) నిరాద్ చౌదరి
2) సల్మాన్ రష్దీ
3) కిరణ్ దేశాయ్
4) అరుంధతీ రాయ్

**(ప్రశ్నలు: 34 – 36): ఒక దేశం, నగరం/ప్రాంతాల కొత్త, పాత పేర్ల కలయికలో సరికాని దాన్ని గుర్తించండి.**

34. 1) నమీబియా – సౌత్ వెస్ట్ ఆఫ్రికా
2) మెక్సికో – ఇన్‌కాస్
3) జింబాబ్వే – రొడీషియా
4) మయన్మార్ – బర్మా

35. 1) అహ్మదాబాద్ – సబర్మతీ
2) ఆలపుజ – అలెప్పి
3) గౌహతి – ప్రాగ్‌జ్యోతిష్యపూర్
4) కోజికోడ్ – కాలికట్

**36.** 1) ఉత్తర్ ప్రదేశ్ – యునైటెడ్ ప్రావిన్స్

2) అరుణాచల్ ప్రదేశ్ – నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజెన్సీ

3) బిహార్ – నార్త్ ఈస్టర్న్ ప్రావిన్స్

4) మధ్యప్రదేశ్ – సెంట్రల్ ప్రావిన్స్

**(ప్రశ్నలు: 37 – 42): కిందివాటిని సరైన కాలానుక్రమంలో అమర్చండి.**

**37.** యుద్ధ పోరాటాలు

ఎ) బాక్సర్ యుద్ధం బి) వాండివాష్ యుద్ధం సి) సోబ్రాన్ యుద్ధం డి) కిర్కీ యుద్ధం

1) ఎ, బి, సి, డి 2) బి, ఎ, సి, డి 3) బి, ఎ, డి, సి 4) ఎ, బి, డి, సి

**38.** ఢిల్లీ సుల్తానులు

ఎ) సయ్యదులు బి) తుగ్లక్‌లు సి) లోడీలు డి) ఖిల్జీలు

1) ఎ, డి, బి, సి 2) డి, ఎ, బి, సి 3) డి, సి, ఎ, బి 4) డి, బి, ఎ, సి

**39.** సంఘటనలు

ఎ) స్వపరిపాలన సమితి బి) లక్నో ఒప్పందం

సి) మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు డి) మొదటి ప్రపంచ యుద్ధ విస్ఫోటనం

1) ఎ, బి, సి, డి 2) బి, డి, ఎ, సి 3) డి, ఎ, బి, సి 4) డి, సి, బి, ఎ

**40.** భారత వైస్రాయ్‌లు

ఎ) రెండో మింటో ప్రభువు బి) లార్డ్ రిప్పన్ సి) లార్డ్ లిట్టన్ డి) లార్డ్ కర్జన్

1) సి, డి, బి, ఎ 2) బి, ఎ, డి, సి 3) సి, బి, డి, ఎ 4) బి, డి, సి, ఎ

**41.** యుద్ధాలు

ఎ) మొదటి కర్ణాటక యుద్ధం బి) మొదటి సిక్కు యుద్ధం

సి) నాలుగో మైసూరు యుద్ధం డి) మూడో పానిపట్టు యుద్ధం

1) సి, డి, ఎ, బి 2) ఎ, డి, సి, బి 3) ఎ, సి, బి, డి 4) సి, బి, ఎ, డి

**42.** సంఘటనలు

ఎ) దండీ మార్చ్ బి) సైమన్ కమిషన్

సి) పూనా ఒప్పందం డి) గాంధీ–ఇర్విన్ ఒప్పందం

1) బి, సి, ఎ, డి 2) డి, సి, బి, ఎ 3) బి, ఎ, సి, డి 4) డి, బి, ఎ, సి

**(ప్రశ్నలు 43 – 60): కిందివాటిని జతపరచండి.**

**43.**

| పట్టిక I (పంట) | పట్టిక II (అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం) |
|---|---|
| ఎ) వేరుశెనగ | 1) మహారాష్ట్ర |
| బి) పత్తి | 2) కర్ణాటక |
| సి) కొబ్బరి | 3) గుజరాత్ |
| డి) కాఫీ | 4) కేరళ |

1) ఎ–4, బి–1, సి–3, డి–2 2) ఎ–3, బి–4, సి–2, డి–1

3) ఎ–3, బి–1, సి–4, డి–2 4) ఎ–2, బి–3, సి–4, డి–1

**44.** పట్టిక I (స్థలం) — పట్టిక II (పరిశ్రమ)

ఎ) అలాంగ్ — 1) వస్త్రాలు

బి) సూరత్ — 2) శుద్ధి చేయడం

సి) హజీరా — 3) నౌకను పగలగొట్టడం

డి) తిరుపూర్ — 4) వజ్రాన్ని కోయడం

1) ఎ–2, బి–1, సి–3, డి–4
2) ఎ–3, బి–4, సి–1, డి–2
3) ఎ–2, బి–4, సి–3, డి–1
4) ఎ–3, బి–4, సి–2, డి–1

**45.** పట్టిక I (జన్యుశాస్త్ర సాధనలు) — పట్టిక II (శాస్త్రవేత్త)

ఎ) బ్యాక్టీరియాలో జన్యువహనం, సంయోగాన్ని కనుక్కోవడం — 1) ఖురానా

బి) లైంగిక సహలగ్న అనువంశికత స్థాపన — 2) కార్న్‌బెర్గ్

సి) ఇ.కొలై నుంచి డీఎన్ఏ పాలిమరేజ్ వివిక్తత — 3) లీడర్‌బర్గ్

డి) సంపూర్ణ జన్యుస్మృతి స్థాపన — 4) మార్గవ్

5) ఒహోవా

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–4, సి–1, డి–5
3) ఎ–4, బి–3, సి–1, డి–5
4) ఎ–3, బి–4, సి–2, డి–1

**46.** పట్టిక I (ప్రముఖ మహిళ) — పట్టిక II (వ్యవస్థ/పరిశ్రమ)

ఎ) అను అగా — 1) ఐసీఐసీఐ బ్యాంకు

బి) చందా కొచ్చర్ — 2) ట్రాక్టర్స్, ఫామ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్

సి) మల్లిక శ్రీనివాసన్ — 3) థెర్మాక్స్ లిమిటెడ్

డి) కిరణ్ మజుందార్ — 4) బయోకాన్

1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–3, బి–2, సి–1, డి–4
3) ఎ–3, బి–1, సి–2, డి–4
4) ఎ–1, బి–3, సి–4, డి–2

**47.** పట్టిక I (ఎముకలు) — పట్టిక II (పేర్లు)

ఎ) రొమ్ము ఎముక — 1) క్లావికల్

బి) కండర వలయ ఎముక — 2) పటెల్లా

సి) మోకాలి చిప్ప — 3) స్కాపులా

డి) భుజం ఎముక — 4) స్టెర్నం

1) ఎ–4, బి–1, సి–3, డి–2
2) ఎ–1 బి–4, సి–3, డి–2
3) ఎ–1, బి–4, సి–2, డి–3
4) ఎ–4, బి–1, సి–2, డి–3

**48.** పట్టిక I (హరప్ప స్థలాలు) — పట్టిక II (నదీ ఒడ్డు)

ఎ) లోథల్ — 1) సట్లెజ్

బి) హరప్పా — 2) గగ్గర్

సి) రోపర్ — 3) భోగవా

డి) కాలిబంగన్ — 4) రావి

1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–2, బి–3, సి–4, డి–1
3) ఎ–3, బి–4, సి–1, డి–2
4) ఎ–4, బి–2, సి–3, డి–1

**49.** పట్టిక I (Term) — పట్టిక II (Meaning)

ఎ) Fiscal deficit — 1) Excess of total expenditure over total receipts

బి) Budget deficit — 2) Excess of revenue expenditure over revenue receipts

సి) Revenue deficit — 3) Excess of total expenditure over total receipts less borrowings

డి) Primary deficit — 4) Excess of total expenditure over total receipts less borrowings and interest payments

1) ఎ–3, బి–1, సి–2, డి–4
2) ఎ–4, బి–2, సి–3, డి–1
3) ఎ–1, బి–3, సి–2 డి–4
4) ఎ–3, బి–2, సి–1, డి–4

**50.** పట్టిక I (సంస్థలు) — పట్టిక II (నగరం)

ఎ. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషియన్ టెక్నాలజీ — 1) చెన్నై

బి. నేషనల్ సెంటర్ ఫర్ అంటార్కిటికా అండ్ ఓషియన్ రిసెర్చ్ — 2) గోవా

సి. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఇండియన్ ఓషియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ — 3) హైదరాబాద్

4) విశాఖపట్నం

1) ఎ–2, బి–3, సి–4
2) ఎ–1, బి–2, సి–3
3) ఎ–1, బి–2, సి–4
4) ఎ–2, బి–1, సి–3

**51.** పట్టిక I — పట్టిక II

ఎ) పాతాళ శిలలు — 1) చలువరాయి

బి) అగ్ని శిలలు — 2) గాబ్రో

సి) అవక్షేప శిలలు — 3) బసాల్ట్

డి) రూపాంతరప్రాప్త శిలలు — 4) ఇసుకరాయి

1) ఎ–3, బి–1, సి–4, డి–2
2) ఎ–2, బి–3, సి–4, డి–1
3) ఎ–4, బి–2, సి–3, డి–1
4) ఎ–2, బి–3, సి–1, డి–4

**52.** పట్టిక I (వనరు) — పట్టిక II (అత్యధిక నిల్వ ఉన్న రాష్ట్రం)

ఎ) బాక్సైట్ — 1) చత్తీస్‌గఢ్

బి) కాపర్ — 2) తమిళనాడు

సి) నికెల్ — 3) రాజస్థాన్

డి) జిప్సం — 4) ఒరిస్సా

1) ఎ–2, బి–3, సి–4, డి–1
2) ఎ–1, బి–3, సి–4, డి–2
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–3, బి–2, సి–1, డి–4

**53.** పట్టిక I | పట్టిక II

ఎ) ఇక్తా | 1) మరాఠాలు

బి) జాగీర్ | 2) ఢిల్లీ సుల్తానులు

సి) అమరం | 3) మొగలులు

డి) మొకాసా | 4) విజయనగరం

1) ఎ–3, బి–2, సి–1, డి–4 2) ఎ–2, బి–3, సి–4, డి–1

3) ఎ–2, బి–3, సి–1, డి–4 4) ఎ–3, బి–2, సి–4, డి–1

**54.** పట్టిక I (లక్షణాలు) | పట్టిక II (కణం)

ఎ) శూన్య ద్రవ్యరాశి | 1) పాసిట్రాన్

బి) అంశిక మార్పు | 2) న్యూట్రినో

సి) అంశిక ఆత్మభ్రమణం | 3) క్వార్క్

డి) సమాకలన ఆత్మభ్రమణం | 4) ఫొనాన్

1) ఎ–2, బి–3, సి–1, డి–4 2) ఎ–3, బి–2, సి–4, డి–1

3) ఎ–2, బి–3, సి–4, డి–1 4) ఎ–3, బి–2, సి–1, డి–4

**55.** పట్టిక I (ఔషధాలు / రసాయనాలు) | పట్టిక II (వాటి ఉపయోగాలు)

ఎ) అట్రోపిన్ | 1) స్థానిక మత్తు

బి) ఈథర్ | 2) గుండె జబ్బు

సి) నైట్రోగ్లిసరిన్ | 3) కనుపాప విస్ఫారణం

డి) పైరిథ్రిన్ | 4) దోమ నియంత్రణ

1) ఎ–1, బి–3, సి–2, డి–4 2) ఎ–1, బి–3, సి–4, డి–2

3) ఎ–3, బి–1, సి–4, డి–2 4) ఎ–3, బి–1, సి–2, డి–4

**56.** పట్టిక I (క్రీడాకారుడు) | పట్టిక II (ఆట)

ఎ) రాజ్యవర్ధన్ రాథోడ్ | 1) చదరంగం

బి) జీవ్ మిల్కా సింగ్ | 2) కారు రేసు

సి) కోనేరు హంపి | 3) షూటింగ్

డి) నారాయణ్ కార్తికేయన్ | 4) గోల్ఫ్

1) ఎ–4, బి–2, సి–1, డి–3 2) ఎ–3, బి–4, సి–1, డి–2

3) ఎ–3, బి–2, సి–1, డి–4 4) ఎ–4, బి–1, సి–2, డి–3

**57.** పట్టిక I (ప్రసిద్ధ రచయితలు) | పట్టిక II (అసలు పేరు)

ఎ) బుచ్చిబాబు | 1) సత్తిరాజు లక్ష్మీనారాయణ

బి) శ్రీశ్రీ | 2) భాగవతుల శంకర శాస్త్రి

సి) బాపు | 3) శివరాజు వెంకట సుబ్బారావు

డి) ఆరుద్ర | 4) శ్రీరంగం శ్రీనివాసరావు

1) ఎ–1, బి–4, సి–2, డి–3 2) ఎ–3, బి–4, సి–1, డి–2

3) ఎ–2, బి–4, సి–3, డి–1 4) ఎ–4, బి–3, సి–2, డి–1

www.eenadupratibha.net

**58.** పట్టిక I (పదబంధం) పట్టిక II (ఆట)

ఎ) చినామిన్ 1) గోల్ఫ్

బి) ఈగిల్ 2) టెన్నిస్

సి) స్పైక్ 3) క్రికెట్

డి) డబుల్ ఫాల్ట్ 4) వాలీబాల్

1) ఎ–3, బి–4, సి–1, డి–2
2) ఎ–3, బి–1, సి–4, డి–2
3) ఎ–1, బి–2, సి–4, డి–3
4) ఎ–1, బి–4, సి–2, డి–3

**59.** పట్టిక I (ఇంధన వాయువులు) పట్టిక II (ముఖ్య రసాయన మిశ్రమాలు)

ఎ) సీఎన్‌జీ 1) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్

బి) కోల్ గ్యాస్ 2) బ్యూటేన్, ప్రొపేన్

సి) ఎల్‌పీజీ 3) మీథేన్, ఈథేన్

డి) వాటర్‌గ్యాస్ 4) హైడ్రోజన్, మీథేన్, కార్బన్ మోనాక్సైడ్

1) ఎ–2, బి–1, సి–3, డి–4
2) ఎ–3, బి–4, సి–2, డి–1
3) ఎ–2, బి–4, సి–3, డి–1
4) ఎ–3, బి–1, సి–2, డి–4

**60.** పట్టిక I (వ్యక్తి) పట్టిక II (రంగం)

ఎ) కిరణ్ కార్నిక్ 1) టెలీ కమ్యూనికేషన్స్

బి) జెజె. ఇరానీ 2) ఉక్కు

సి) బ్రిజ్ మోహన్ ముంజాల్ 3) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

డి) సునీల్ మిట్టల్ 4) ద్విచక్ర వాహనాలు

1) ఎ–4, బి–2, సి–3, డి–1
2) ఎ–1, బి–4, సి–3, డి–2
3) ఎ–3, బి–2, సి–4, డి–1
4) ఎ–2, బి–3, సి–4, డి–1

**61.** మన దేశంలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి, నిల్వలు ఉన్న రాష్ట్రం?

1) పశ్చిమ్ బంగా 2) బిహార్ 3) ఝార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

**62.** విమానంలో బ్లాక్ బాక్స్ ఎక్కడ అమర్చి ఉంటుంది?

1) కాక్‌పిట్ 2) తోక భాగం 3) కుడి రెక్క దగ్గర 4) ఏదీకాదు

**63.** ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన అవినీతి గ్రహణ శక్తి సూచీలో భారతదేశం ఎన్నో స్థానంలో ఉంది?

1) 56 2) 70 3) 94 4) 114

**64.** సునీతా విలియమ్స్ అంతరిక్షానికి వెళ్లిన ఎన్నో భారతీయ/ భారతీయ సంతతికి చెందిన వ్యక్తి?

1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

**65.** రాజస్థాన్‌లో ఉన్న పర్వత శ్రేణి?

1) సాత్పురా 2) సహ్యాద్రి 3) వింధ్య 4) ఆరావళి

**66.** కిందివాటిలో రేడియోధార్మిక కిరణాలను శోషించే మూలకం?

1) బిస్మత్ 2) లెడ్ 3) సోడియం 4) మెగ్నీషియం

**67.** సూర్యుడి నుంచి భూమి దూరం ప్రస్తుతం $\frac{1}{4}$ మాత్రమే అయితే ఆ సంవత్సరం కాలపరిమితి

1) $\frac{1}{2}$ ప్రస్తుత సంవత్సరం
2) $\frac{1}{4}$ ప్రస్తుత సంవత్సరం
3) $\frac{1}{8}$ ప్రస్తుత సంవత్సరం
4) $\frac{1}{16}$ ప్రస్తుత సంవత్సరం

**68.** దిల్లీ నుంచి పరిపాలించిన ఆఖరి హిందూ రాజు ఎవరు?

1) హర్షవర్ధనుడు
2) హరీష్ చంద్రా
3) హేమచంద్ర
4) మొదటి హర్షవర్ధనుడు

**69.** కేంద్ర బ్యాంకు నగదు నిష్పత్తిని (CRR) తగ్గించడం వల్ల పరపతి సృష్టిపై ఏ విధమైన ప్రభావం ఉంటుంది?

1) పరపతి సృష్టిని పెంచుతుంది
2) పరపతి సృష్టిని తగ్గిస్తుంది
3) పరపతి సృష్టిపై ఏ ప్రభావం ఉండదు
4) పరపతి సృష్టిని మొదట తగ్గించి ఆ తర్వాత పెంచుతుంది.

**70.** కిందివాటిలో మెగ్నీషియం (Mg) ధాతువు?

1) బెరైల్ 2) బారైట్స్ 3) కార్నలైట్ 4) హెమటైట్

**71.** కిందివాటిలో పరాయస్కాంత పదార్థం?

1) పాదరసం 2) గాడోలినియం 3) ప్లాటినం 4) బిస్మత్

**72.** కింది హైడ్రోకార్బన్లలో అణు భారాల ఎగువ శ్రేణి క్రమంలో సరైంది?

1) మీథేన్, ఈథేన్, ప్రొపేన్, బ్యూటేన్
2) ప్రొపేన్, బ్యూటేన్, ఈథేన్, మీథేన్
3) బ్యూటేన్, ఈథేన్, ప్రొపేన్, మీథేన్
4) బ్యూటేన్, ప్రొపేన్, ఈథేన్, మీథేన్

**73.** కిందివాటిలో సరికాని జత?

1) పిట్స్ ఇండియా చట్టం – వారన్ హేస్టింగ్
2) లాప్స్ సిద్ధాంతం – డల్హౌసి
3) మాండలిక ముద్రణ చట్టం – కర్జన్
4) ఇల్బర్ట్ బిల్లు – రిప్పన్

**74.** 1993 జాతీయ మానవ హక్కుల కమిషన్ చట్టం ప్రకారం కిందివారిలో ఎవరు అధ్యక్షుడిగా ఉండవచ్చు?

1) సర్వీసులో ఉన్న ఏదైనా సర్వోన్నత న్యాయస్థానం న్యాయాధిపతి
2) సర్వీసులో ఉన్న ఏదైనా అత్యున్నత న్యాయస్థానం న్యాయాధిపతి
3) పదవీవిరమణ పొందిన భారత ముఖ్యన్యాయాధిపతి మాత్రమే
4) ఏదైనా అత్యున్నత న్యాయస్థానంలో పదవీ విరమణ పొందిన ముఖ్యన్యాయాధిపతి మాత్రమే

**75.** కిందివాటిలో అస్వస్థ మానవ శరీరం భావించే అవస్థలు

ఎ. వాచిన శోషరస కణుపు బి. రాత్రి సమయంలో చెమట పట్టడం
సి. జ్ఞాపక శక్తి కోల్పోవడం డి. బరువు తగ్గడం

1) ఎ, బి 2) బి, సి, డి 3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**76.** ఏ భారత రాజ్యాంగ నిబంధన 'పద్నాలుగు సంవత్సరాల్లోపు పిల్లలను కర్మాగారాలు, గనుల్లో ప్రమాదకరమైన ఉద్యోగం, లేదా పనిచేయడానికి నియమించకూడదు' అని చెప్పినది?

1) నిబంధన 24 2) నిబంధన 45

3) నిబంధన 330 4) నిబంధన 368

**77.** కింది దృగ్విషయాల్లో భూకంపానికి కారణమైంది?

ఎ. భ్రంశం అభివృద్ధి చెందడం

బి. భ్రంశం వెంబడి కదలిక

సి. అగ్నిపర్వత పేలుడు వల్ల ఏర్పడే సంయోగం

డి. శిలా ముడత

1) ఎ, బి, సి 2) బి, డి 3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**78.** ఆక్టోపస్ ఒక

1) ఆంత్రోపాడ్ 2) ఇకైనోడెర్మ్ 3) హెమీకార్డేట్ 4) మొలస్కా

**79.** కిందివాటిలో యునెస్కో ప్రపంచ సాంస్కృతిక వారసత్వ పట్టికలో లేనిది?

1) ఆగ్రా కోట 2) ఢిల్లీలోని హుమయూన్ సమాధి

3) తిరుపతి – తిరుమల దేవాలయం 4) కియోల్ దేవ్ ఘనా నేషనల్ పార్క్

**80.** అజంతా, ఎల్లోరా గుహల్లో ఉన్న వర్ణ చిత్రాలు ఎవరి పాలనలో చిత్రకళాభివృద్ధికి గుర్తింపుగా ఉన్నాయి?

1) రాష్ట్రకూటులు 2) పల్లవులు 3) పాండ్యులు 4) చాళుక్యులు

**81.** వోక్స్‌వ్యాగన్ తన కారు ఉత్పత్తి యంత్రాగారాన్ని భారతదేశంలో ఎక్కడ స్థాపించాలని నిర్ణయించుకుంది?

1) వైజాగ్ 2) చెన్నై 3) పుణె 4) గుర్గావ్

**82.** యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) మహారాష్ట్ర 2) పశ్చిమ్ బంగా 3) బిహార్ 4) రాజస్థాన్

**83.** మార్సుపియల్స్ అని పిలిచే జంతువుల జాతి ఏ దేశంలో ఉంది?

1) ఆఫ్రికా 2) ఆస్ట్రేలియా 3) దక్షిణ అమెరికా 4) అలస్కా

**84.** అలెగ్జాండర్ దండెత్తినపుడు ఉత్తర భారతదేశాన్ని ఏ రాజ వంశస్థులు పరిపాలిస్తున్నారు?

1) నందా 2) మౌర్య 3) శుంగ 4) కణ్వ

**85.** భారతదేశ ముఖ్య ఎన్నికల కమిషనర్ ఎవరు?

1) టాండన్ 2) కృష్ణమూర్తి 3) గోపాలస్వామి 4) లింగ్డో

**86.** ప్రపంచ అభివృద్ధి నివేదిక 2006 ప్రకారం, అత్యధిక తలసరి ఆదాయం ఉన్న దేశం

1) లగ్జెంబర్గ్ 2) స్విట్జర్లాండ్

3) నార్వే 4) జపాన్

**87.** ఏ మృగం వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్‌కు చిహ్నం

1) పులి 2) జెయింట్ పాండ

3) హార్న్ బిల్ 4) పోలార్ బేర్

www.eenadupratibha.net

88. నాన్సీ పెలోసి ఎవరు?

1) యూఎస్ఏ ప్రజాప్రతినిధుల సభలో మొదటి మహిళా సభాపతి

2) యూఎస్ఏ మొదటి మహిళా ఆస్ట్రొనాట్

3) వరుసగా 3 సార్లు సెనెటర్‌గా ఎన్నికైన మొదటి అమెరికన్ మహిళ

4) ఏదీకాదు

89. నికరాగ్వా రాష్ట్రపతి

1) హ్యూగో చావెజ్ 2) డానియల్ ఆర్టేగా 3) లూలా 4) ఫిడెల్ క్యాస్ట్రో

90. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థం

1) బంగారం 2) అల్యూమినియం 3) రాగి 4) కోబాల్ట్

91. 'A Brief History of Time' పుస్తక రచయిత?

1) బెర్ట్రాండ్ రస్సెల్ 2) స్టీఫెన్ హాకింగ్ 3) నీరద్ చౌదరి 4) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

92. ఏ రాజ్యాంగ కాలపట్టికలో కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలను పేర్కొన్నారు?

1) 2వ 2) 7వ 3) 8వ 4) 9వ

93. ప్రస్తుత మానవ అభివృద్ధి సూచీలో భారతదేశ స్థానం?

1) 96 2) 106 3) 116 4) 126

94. గాలితో ఏర్పడే పరాగ సంపర్కాన్ని ఏమంటారు?

1) వాయు పరాగ సంపర్కం 2) జల పరాగ సంపర్కం

3) జీవ పరాగ సంపర్కం 4) కీటక పరాగ సంపర్కం

95. కిందివాటిలో పడమరవైపు ప్రవహించని నది?

1) మహానది 2) నర్మదా 3) తపతి 4) మహి

96. కిందివాటిలో భూటాన్‌కు సరిహద్దుగా ఉన్న రాష్ట్రాలు

1) అసోం, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమ్ బంగా, సిక్కిం

2) అసోం, మిజోరాం, పశ్చిమ్ బంగా

3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, మిజోరాం

4) అసోం, త్రిపుర, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

97. మానవ అభివృద్ధి సూచీలో ఏ మూడు భారత రాష్ట్రాల స్థానం చైనా కంటే ఉన్నతంగా ఉంది?

1) మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ 2) కేరళ, కర్ణాటక, తమిళనాడు

3) కేరళ, పంజాబ్, హరియాణా 4) కేరళ, పంజాబ్, మహారాష్ట్ర

98. భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వార్షిక నివేదికను ఎవరికి దాఖలు చేయాలి?

1) భారత రాష్ట్రపతి 2) పార్లమెంటు

3) ప్రధానమంత్రి 4) భారత రిజర్వు బ్యాంకు

99. క్రియాశీల అగ్ని పర్వతాలు భారతదేశంలో ఏ భాగంలో ఉన్నాయి?

1) లకాడివ్, మినికాయ్ దీవులు 2) అరుణాచల్‌ప్రదేశ్

3) అండమాన్ నికోబార్ దీవులు 4) నాగాలాండ్

**100.** ట్రోపో ఆవరణం పైన ఉండే వాతావరణ ప్రాంతం

1) శిలావరణం 2) ఊర్ధ్వ ఆవరణం 3) ఐనో ఆవరణం 4) స్ట్రాటో ఆవరణం

**101.** "The fortune at the bottom of the Pyramid: Eradicating poverty through profits" పుస్తక రచయిత?

1) ఫ్యూకెరా 2) సి.కె. ప్రహ్లాద్ 3) వారన్ బఫెట్ 4) స్వామినాథన్ అయ్యర్

**102.** లోకాయుక్త సంస్థను ఏర్పాటుచేసిన మొదటి రాష్ట్రం?

1) ఒడిశా 2) రాజస్థాన్ 3) మధ్యప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్

**103.** కాంబే చమురు క్షేత్రాలు ఎక్కడ ఉన్నాయి?

1) అసోం 2) రాజస్థాన్ 3) గుజరాత్ 4) పశ్చిమ్ బంగా

**104.** రక్త పీడనాన్ని దేంతో కొలుస్తారు?

1) గాల్వనో మీటరు 2) స్ఫిగ్నోమానో మీటరు

4) బారో మీటరు 4) హైగ్రో మీటరు

**105.** భూమి నుంచి ఒక వస్తువు యొక్క పలాయన వేగం దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) ఆ వస్తువు యొక్క ద్రవ్యరాశి 2) ప్రక్షేపకం యొక్క కోణం

3) భూమి ద్రవ్యరాశి, వ్యాసార్ధం 4) ఏదీకాదు

**106.** బ్లడ్‌గ్రూపు తెలియని వ్యక్తికి ఏ గ్రూపు బ్లడ్‌ను సురక్షితంగా ఇవ్వవచ్చు?

1) O $Rh^{+}$ 2) O $Rh^{-}$ 3) AB $Rh^{+}$ 4) AB $Rh^{-}$

**107.** వన్‌డే ఇంటర్నేషనల్, టెస్ట్ క్రికెట్‌తో కలిపి 1000 వికెట్లను పూర్తిచేసిన మొదటి ప్రపంచ బౌలర్ ఎవరు?

1) షేన్ వార్న్ 2) ముత్తయ్య మురళీధరన్ 3) వసీం అక్రమ్ 4) గ్లెన్ మెక్‌గ్రాత్

**108.** ఎవరి పాలనా కాలంలో ఛెంగిజ్ ఖాన్ భారతదేశంపై దండెత్తాడు?

1) బాల్బన్ 2) ఫిరోజ్ తుగ్లక్

3) ఇల్‌టుట్‌మిష్ 4) మహమ్మద్ బిన్ తుగ్లక్

**109.** జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?

1) సబర్మతి 2) కృష్ణ 3) కావేరి 4) శరావతి

**110.** కాంతి వక్రీభవించినప్పుడు మారనిది?

1) పౌనఃపున్యం 2) తరంగదైర్ఘ్యం

3) కంపన పరిమితి 4) వేగం

**111.** నోబెల్ బహుమతుల్లో చివరగా ఏ రంగాన్ని చేర్చారు?

1) శాంతి 2) వైద్యశాస్త్రం 3) ఆర్థిక శాస్త్రం 4) భౌతిక శాస్త్రం

**112.** ఇటీవల పదవీచ్యుతుడైన థాయ్‌లాండ్ ప్రధానమంత్రి ఎవరు?

1) క్వాయ్‌జుమి 2) షినవత్రా 3) చులానాంట్ 4) సుకర్నోపుత్రి

**113.** కిందివాటిలో అతి తక్కువ వైశాల్యం ఉన్న రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్ 2) గుజరాత్

3) కర్ణాటక 4) తమిళనాడు

www.eenadupratibha.net

**114.** నదుల పొడవును బట్టి అవరోహణ క్రమంలో అమర్చి, సరైన దాన్ని గుర్తించండి.

1) గోదావరి, మహానది, నర్మదా, తపతి
2) గోదావరి, నర్మదా, మహానది, తపతి
3) నర్మదా, గోదావరి, తపతి, మహానది
4) నర్మదా, తపతి, గోదావరి, మహానది

**115.** ప్రకృతిలో సంభవించే ఏ దృగ్విషయాల వల్ల మరీచిక ఏర్పడుతుంది?

ఎ. భౌమిక తాపనం  బి. కాంతి పరావర్తనం  సి. కాంతి వక్రీభవనం  డి. కాంతి వివర్తనం

1) ఎ, బి  2) బి, సి, డి  3) ఎ, సి  4) డి మాత్రమే

**116.** "Knesset" ఏ దేశపు పార్లమెంటు?

1) ఇజ్రాయెల్  2) స్వీడన్  3) పోలాండ్  4) జెకోస్లోవేకియా

**117.** అండమాన్ నికోబార్ దీవులపై ప్రాదేశిక అధికార పరిధి ఏ అత్యున్నత న్యాయస్థానానికి ఉంటుంది?

1) ఆంధ్రప్రదేశ్  2) తమిళనాడు  3) కోల్‌కతా  4) ఒడిశా

**118.** లోక్‌సభ కాలపరిమితిని..........

1) ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించకూడదు
2) ఒకసారి ఆరు నెలల చొప్పున పొడిగించవచ్చు
3) అత్యవసర పరిస్థితి ప్రకటన సమయంలో ఒకసారికి ఒక సంవత్సరం చొప్పున పొడిగించవచ్చు
4) అత్యసవర పరిస్థితి ప్రకటన సమయంలో రెండు సంవత్సరాల చొప్పున పొడిగించవచ్చు

**119.** భారత రాజ్యాంగ ముసాయిదాను రాసిన రాజ్యాంగ పరిషత్ సభ్యులు

1) బ్రిటిష్ పార్లమెంట్ ద్వారా నామినేట్ అయినవారు
2) గవర్నర్ జనరల్ ద్వారా నామినేట్ అయినవారు
3) వివిధ ప్రాంతీయ శాసన సభల ద్వారా ఎన్నికైనవారు
4) భారత జాతీయ కాంగ్రెస్, ముస్లిం లీగ్ ద్వారా ఎన్నికైనవారు

**120.** భూమిలోని అతి లోపలి పొరను ఏమంటారు?

1) శిలావరణం  2) మీసో ఆవరణం  3) ఎస్తనో ఆవరణం  4) భారావరణం

**121.** 2006లో డేవిస్ కప్‌ను గెలుచుకున్న దేశం?

1) అర్జెంటీనా  2) రష్యా  3) స్పెయిన్  4) ఆస్ట్రేలియా

**122.** రామన్ మెగసేసే పురస్కార గ్రహీత శాంతా సిన్హా ఏ రాష్ట్రానికి చెందినవారు?

1) ఉత్తర్ ప్రదేశ్  2) ఆంధ్రప్రదేశ్  3) బిహార్  4) హరియాణా

**123.** టాటా గ్రూపు సంస్థ కొత్త ఫ్యాక్టరీని ఎక్కడ ఏర్పరచడానికి ప్రణాళికను రూపొందిస్తుంది?

1) ఘజియాబాద్  2) సింగూర్  3) నందిగ్రామ్  4) హోసూర్

**124.** దూరాన్ని బట్టి సూర్యుడి నుంచి గ్రహాలను సరైన క్రమంలో అమర్చండి.

1) బుధుడు, శుక్రుడు, అంగారకుడు, శని, బృహస్పతి
2) శుక్రుడు, బుధుడు, అంగారకుడు, శని, బృహస్పతి
3) బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని
4) శుక్రుడు, బుధుడు, బృహస్పతి, అంగారకుడు, శని

**125.** 2008లో 29వ ఒలింపిక్స్ చైనాలో జరగనుంది. అయితే 2012లో 30వ ఒలింపిక్స్‌ను ఎక్కడ నిర్వహించనున్నారు?

1) జర్మనీ 2) యూకే 3) కెనడా 4) నిర్ణయించలేదు

**126.** 2007 ప్రపంచ సేనా క్రీడలను ఎక్కడ నిర్వహించనున్నారు?

1) బీజింగ్ 2) ఇస్తాంబుల్ 3) హైదరాబాద్ 4) లిస్బన్

**127.** భారతదేశంలో అధికంగా అమ్ముడయ్యే సాఫ్ట్ డ్రింక్ ఏది?

1) స్ప్రైట్ 2) కోకా కోలా 3) థమ్స్ అప్ 4) లిమ్కా

**128.** ఇటీవల RBI పెంచిన 0.5% CRR, బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యాన్ని ఎంతకు తగ్గించారు?

1) రూ. 5000 కోట్లకు 2) రూ. 13,000 కోట్లకు

3) రూ. 20,000 కోట్లకు 4) రూ. 30,000 కోట్లకు

**129.** నైవేలి థర్మల్ ప్రాజెక్టు ఎక్కడ ఉంది?

1) కర్ణాటక 2) తమిళనాడు 3) కేరళ 4) ఏదీకాదు

**130.** బైలాడీలా ఇనుప ఖనిజ గనులు ఎక్కడ ఉన్నాయి?

1) తమిళనాడు 2) ఒడిశా 3) చత్తీస్‌గఢ్ 4) మధ్యప్రదేశ్

**131.** మహాబలిపురం నగరాన్ని ఎవరు స్థాపించారు?

1) సింహ విష్ణు 2) మొదటి నరసింహ వర్మ

3) రెండో నరసింహ వర్మ 4) పరమేశ్వర వర్మ

**132.** కింది రాష్ట్రాల్లో అరుణాచల్‌ప్రదేశ్‌తో సరిహద్దు కానిది?

1) అసోం 2) నాగాలాండ్ 3) భూటాన్ 4) మేఘాలయ

**133.** హీరాకుడ్ ఆనకట్టను ఏ నదిపై నిర్మించారు?

1) మహానది 2) కావేరి 3) సట్లెజ్ 4) చంబల్

**134.** కిందివాటిలో ఏ అణుశక్తి కేంద్రాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించారు?

1) కల్పకం 2) నరోరా 3) తారాపూర్ 4) రావత్‌భట

**135.** కేంద్రక ఇంధన సంశ్లిష్టం (Nuclear Fuel Complex) ఎక్కడ ఉంది?

1) నాగ్‌పూర్ 2) బెంగళూరు 3) హైదరాబాద్ 4) పుణె

**136.** కిందివారిలో ప్రథమ భారతరత్న పురస్కార గ్రహీత?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) ఇందిరా గాంధీ

3) సర్వేపల్లి రాధాకృష్ణన్ 4) బాబూ రాజేంద్రప్రసాద్

**137.** ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (Economic Advisory Council) అధ్యక్షుడు ఎవరు?

1) డాక్టర్ రాకేష్ మోహన్ 2) డాక్టర్ రంగరాజన్

3) జయతీ ఘోష్ 4) డాక్టర్ వై.వి. రెడ్డి

**138.** 1949లో తమిళనాడులో డీఎంకే పార్టీని స్థాపించినవారు?

1) ఇ.వి. రామస్వామి నాయకర్ 2) రామస్వామి మొదలియార్

3) సి.ఎన్. అన్నాదురై 4) సి.పి. రామస్వామి అయ్యర్

**139.** భారతదేశంలోని పోర్చుగీసు ప్రధాన కార్యాలయాన్ని కోచి నుంచి గోవాకు మార్చిన పోర్చుగీసు గవర్నర్ ఎవరు?

1) అల్ఫాన్సో డి ఆల్బుకర్క్      2) ఫ్రాన్సిస్కో డి అల్మీడా
3) వినోడా కుంచా      4) మార్టిన్ అల్ఫాన్సో డిసౌజా

**140.** కిందివాటిలో నదకర్ని సమితి సిఫార్సుల ఆధారంగా ఏర్పడిన స్టాక్ ఎక్స్ఛేంజ్?

1) బీఎస్ఈ      2) ఎమ్ఎస్ఈ      3) ఎన్ఎస్ఈ      4) సీఎస్ఈ

**141.** జాతీయ ఎయిడ్స్ పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది?

1) ముంబయి      2) పుణె      3) చెన్నై      4) దిల్లీ

**142.** పార్లమెంటుకు తన నివేదికలను సమర్పించని సంస్థ?

1) యుపీఎస్సీ      2) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
3) ఆర్థిక సంఘం      4) ఎన్నికల సంఘం

**143.** కిందివాటిలో సర్కారియా కమిషన్‌కు సంబంధించింది?

1) సిక్కుల ఊచకోత      2) గాంధీ శాంతిస్థాపన వ్యవహారాలు
3) కేంద్ర, రాష్ట్ర సంబంధాలు      4) కనిష్క దుర్ఘటన

**144.** సిక్కు గురువైన అర్జున్ సింగ్ ఆశీర్వాదాన్ని కోరిన మొగల్ చక్రవర్తి?

1) బాబర్      2) హుమయూన్      3) అక్బర్      4) ఎవరూ కాదు

**145.** ఏ దేశ సహాయంతో విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని స్థాపించారు?

1) జర్మనీ      2) బ్రిటన్      3) జపాన్      4) రష్యా

**146.** కోర్బా థర్మల్ పవర్ స్టేషన్ ఎక్కడ ఉంది?

1) ఝార్ఖండ్      2) ఛత్తీస్‌గఢ్      3) ఉత్తరాంచల్      4) మధ్యప్రదేశ్

**147.** ఫెడరేషన్ కప్ ఏ క్రీడకు సంబంధించింది?

1) గోల్ఫ్      2) హాకీ      3) ఫుట్‌బాల్      4) చదరంగం

**148.** 1919 జలియన్ వాలాబాగ్ దురంతానికి నిరసనగా బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన బిరుదును తిరస్కరించిన వ్యక్తి?

1) తేజ్ బహదూర్ సప్రూ      2) అశుతోష్ ముఖర్జీ
3) రవీంద్రనాథ్ ఠాగూర్      4) సయ్యద్ అహ్మద్ ఖాన్

**149.** హర్ష చక్రవర్తి దక్షిణ దిశవైపు దండయాత్రలను నర్మదా నది వద్ద నిలువరించిన రాజు?

1) మొదటి పులకేశి      2) రెండో పులకేశి
3) మొదటి విక్రమాదిత్య      4) రెండో విక్రమాదిత్య

**150.** కింది దేశాల్లో భూపరివేష్టిత దేశం?

1) బొలీవియా      2) పెరూ      3) సురినాం      4) ఉరుగ్వే

**151.** నెపోలియన్, విల్లింగ్‌టన్ రాజుకు యుద్ధం జరిగిన వాటర్‌లూ ప్రాంతం ఏ దేశంలో ఉంది?

1) ఫ్రాన్స్      2) ఇంగ్లండ్      3) జర్మనీ      4) బెల్జియం

**152.** మహాత్మా గాంధీ, కస్తూర్బా గాంధీని నిర్బంధించిన ఆగాఖాన్ రాజభవనం ఏ నగరంలో ఉంది?

1) జయపుర      2) అహ్మదాబాద్      3) పుణె      4) మైసూర్

**153.** కిందివాటిని సరైన క్రమంలో అమర్చండి.

1) శంకరాచార్య – రామానుజ – చైతన్య  2) రామానుజ – శంకరాచార్య – చైతన్య
3) రామానుజ – చైతన్య – శంకరాచార్య  4) శంకరాచార్య – చైతన్య – రామానుజ

**154.** సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం చేయడానికి ఎక్కువ సమయాన్ని తీసుకునే గ్రహం?

1) భూమి  2) బృహస్పతి  3) అంగారకుడు  4) శుక్రుడు

**155.** అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు?

1) డాక్టర్ ఎం.ఆర్. శ్రీనివాసన్  2) డాక్టర్ పి.కె. అయ్యంగార్
3) డాక్టర్ అనిల్ కకోద్కర్  4) డాక్టర్ ఎస్. బెనర్జీ

**156.** అమెరికన్ రిటైల్ సంస్థ వాల్‌మార్ట్ ఇటీవల ఏ భారత సంస్థతో సంబంధాన్ని ఏర్పరుచుకుంది?

1) రిలయన్స్  2) పాంటలూన్స్  3) భారతి  4) ఏదీకాదు

**157.** శ్రీలంక ప్రభుత్వానికి, ఎల్‌టీటీఈకి మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న దేశం?

1) ఫిన్‌లాండ్  2) నార్వే  3) డెన్మార్క్  4) స్విట్జర్లాండ్

**158.** ఆసియా క్రీడల్లో మూడు బంగారు పతకాలను గెలుచుకున్న మొదటి భారత క్రీడాకారిణి పి.టి. ఉష. అయితే రెండోవారు .....?

1) రాజ్యవర్ధన్ రాథోడ్  2) అంజలి భగవత్
3) జస్పాల్ రాణా  4) ఎవరూ కాదు

**159.** దోహా ఆసియా క్రీడల్లో మహిళల హెప్టాథ్లాన్‌లో పతకాన్ని గెలుచుకున్న ఆంధ్రప్రదేశ్ అథ్లెట్?

1) శాంతి  2) సోమా  3) శోభ  4) ఎవరూ కాదు

**160.** 2006 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఏ దేశానికి చెందినవారు?

1) ఫిన్‌లాండ్  2) బంగ్లాదేశ్  3) అఫ్ఘానిస్థాన్  4) నార్వే

**161.** జాతీయ పోలీసు కమిషన్ నివేదిక ఆధారంగా ఇటీవల సుప్రీంకోర్టు పోలీసు సంస్కరణలపై చరిత్రాత్మక తీర్పును విడుదల చేసింది. అయితే ఆ నివేదికను ఎప్పుడు దాఖలు చేశారు?

1) 10 ఏళ్ల కిందట  2) 15 ఏళ్ల కిందట  3) 20 ఏళ్ల కిందట  4) 25 ఏళ్ల కిందట

**162.** రిమోట్ కంట్రోల్ ద్వారా దూరదర్శిని పనిచేయడానికి ఏ తరంగాలను ఉపయోగిస్తారు?

1) కాంతి తరంగాలు  2) ధ్వని తరంగాలు
3) సూక్ష్మ తరంగాలు  4) రేడియో తరంగాలు

**163.** NASDAQ – 100 సూచీని ప్రపంచ సూచీలో చేర్చిన మొదటి భారత సంస్థ?

1) టీసీఎస్  2) విప్రో  3) ఇన్ఫోసిస్  4) సత్యం

**164.** ఇటీవల మరణించిన అగస్టో పినోచెట్ ఏ దేశానికి సర్వాధికారి?

1) బొలీవియా  2) పరాగ్వే  3) కొలంబియా  4) చిలీ

**165.** లార్డ్ కర్జన్ నియమించిన పోలీస్ సంస్కరణల సంఘానికి ప్రధానాధికారి ఎవరు?

1) మెక్‌రీఫ్  2) ఫెమిన్  3) డ్యురండ్  4) ఫ్రేసర్

**166.** ధన్వంతరి ఎవరి ఆస్థాన వైద్యుడు?

1) చంద్రగుప్త విక్రమాదిత్యుడు 2) అశోకుడు

3) సముద్రగుప్తుడు 4) స్కందగుప్తుడు

**167.** కేరళ తర్వాత అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రం?

1) మేఘాలయ 2) మిజోరం 3) మణిపూర్ 4) హిమాచల్ ప్రదేశ్

**168.** ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి?

1) టంగుటూరి ప్రకాశం 2) నీలం సంజీవరెడ్డి

3) బెజవాడ గోపాల్ రెడ్డి 4) దామోదరం సంజీవయ్య

**169.** మహాత్మా గాంధీ హత్యకు కారకులైన నాథురాం గాడ్సేతో పాటు ఉరిశిక్షకు గురైన మరో వ్యక్తి?

1) నారాయణ ఆప్టే 2) గోపాల్ గాడ్సే 3) గోవింద శివల్ కార్ 4) మనోజ్ పటేల్

**170.** దండకారణ్యం ఏ రాష్ట్రంలో విస్తరించి లేదు?

1) ఆంధ్రప్రదేశ్ 2) ఒడిశా 3) మహారాష్ట్ర 4) ఛత్తీస్‌గఢ్

**171.** ముస్లిం జనాభా ఆధారంగా కింది దేశాలను అవరోహణ క్రమంలో అమర్చండి.

ఎ. పాకిస్థాన్ బి. భారతదేశం సి. ఇండోనేషియా డి. బంగ్లాదేశ్

1) ఎ, బి, సి, డి 2) సి, ఎ, బి, డి

3) ఎ, డి, సి, బి 4) డి, సి, బి, ఎ

**172.** బాలల అభివృద్ధి కోసం పనిచేసే ప్రతినిధి సంస్థ?

1) యూఎన్‌వో 2) యునిసెఫ్ 3) యునెస్కో 4) యూఎన్‌డీపీ

**173.** బీఆర్ అంబేద్కర్ పేరులో బీఆర్ అంటే?

1) బాబా రామ్‌జీ 2) భీమ్‌రావ్ రావోజి

3) భగవాన్ రావ్ 4) భీమ్‌రావ్ రామ్‌జీ

**174.** కంచి వరకు తన రాజ్యాన్ని విస్తరింపజేసిన కాకతీయ రాజు?

1) రెండో ప్రోలుడు 2) మహాదేవుడు 3) గణపతి దేవుడు 4) రుద్రుడు

**175.** 'యురేకా' పదాన్ని సంబోధించినవారు?

1) అరిస్టాటిల్ 2) ఆర్కిమెడిస్ 3) హోమర్ 4) ప్లేటో

**176.** నవ బ్రహ్మ దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి?

1) ద్రాక్షారామం 2) శ్రీశైలం 3) ఆలంపూర్ 4) తిరుపతి

**177.** దక్షిణ కొరియాకు చెందిన బాన్-కి-మూన్ ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌గా ఆసియా నుంచి ఆ పదవిని చేపట్టినవారిలో ఎన్నో వ్యక్తి?

1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

**178.** మహారాష్ట్రలో లేని గుహలు?

1) అజంతా గుహలు 2) ఎలిఫెంటా గుహలు

3) బెలుం గుహలు 4) ఎల్లోరా గుహలు

**179.** 'మాలపల్లి' నవలా రచయిత?

1) ఉన్నవ లక్ష్మీ నారాయణ　2) శ్రీశ్రీ
3) జాషువా　4) విశ్వనాథ సత్యనారాయణ

**180.** హనుమకొండలో వేయి స్తంభాల దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?

1) గుండయ్య　2) రుద్రాంబ　3) గణపతి దేవుడు　4) మొదటి ప్రతాపరుద్రుడు

**181.** ఒక జన్యువు రెండూ లేదా అంతకంటే ఎక్కువ లక్షణాలను ఒకేసారి నియంత్రించే దృగ్విషయాన్ని ఏమంటారు?

1) అపోమిక్సిస్　2) ప్లియోట్రోపి　3) పాలీప్లాయిడీ　4) పాలిటేనీ

**182.** శ్రీలంక రాష్ట్రపతి

1) కుమార జయవర్ధనే　2) మహిందా రాజపక్సే
3) అనూర బండారనాయకే　4) ఎవరూ కాదు

**183.** వాలీబాల్ జట్టులో సభ్యుల సంఖ్య

1) అయిదు　2) ఆరు　3) ఏడు　4) ఎనిమిది

**184.** కోహిమ ఏ రాష్ట్ర రాజధాని?

1) మిజోరం　2) మణిపూర్　3) నాగాలాండ్　4) మేఘాలయ

**185.** ఒక పదార్థాన్ని ఏ ఉష్ణోగ్రత వద్ద చల్లబర్చడానికి వీలుకాదు

1) $-98.5°$ C　2) $-100°$ C　3) $-273.15°$ C　4) $-469.5°$ C

**186.** కిందివాటిలో ప్యాంగ్‌యాంగ్ రాజధాని?

1) దక్షిణ కొరియా　2) కాంబోడియా　3) ఉత్తర కొరియా　4) ఏదీకాదు

**187.** ఐక్యరాజ్య సమితి యొక్క ఆరు అధికార భాషలు రష్యన్, చైనీస్, ఇంగ్లిష్, ఫ్రెంచి, స్పానిష్, ....

1) హిందీ　2) ఉర్దూ　3) అరబిక్　4) జపనీస్

**188.** కిందివాటిలో సరికాని జత?

1) హెమటైట్ : రాగి　2) బాక్సైట్ : అల్యూమినియం
3) మోనజైట్ : థోరియం　4) పిచ్‌బ్లెండ్ : యురేనియం

**189.** రాజస్థాన్‌లోని రాణా ప్రతాప్ సాగర్ ప్లాంట్ దేనికి సంబంధించింది?

1) అణువిద్యుత్　2) సౌరశక్తి　3) జలవిద్యుచ్ఛక్తి　4) నీటిపారుదల

**190.** రెండు స్థలాల మధ్య ఉన్న సమయ భేదం 2 గంటల 20 నిమిషాలైతే వాటి రేఖాంశాల మధ్య భేదం?

1) 30°　2) 35°　3) 40°　4) 45°

**191.** అలీనోద్యమాన్ని స్థాపించిన నాయకులు?

1) నెహ్రూ, నాసర్, టిటో　2) నెహ్రూ, సుకర్నో, సదత్
3) నెహ్రూ, సుకర్నో, హోచిమిన్　4) నెహ్రూ, సదత్, టిటో

**192.** 1904లో వీడీ సావర్కర్ స్థాపించిన విప్లవాత్మక రహస్య సంఘం?

1) సంధ్య　2) యుగంతర్　3) అభినవ్ భారత్　4) గద్దర్

**193.** కిందివాటిలో క్రాకింగ్ అనే ప్రక్రియ ఏ ఉత్పత్తికి సంబంధించింది?

1) సబ్బు 2) పెట్రోలు 3) గాజు 4) అలంకరణ ద్రవ్యాలు

**194.** కిందివాటిలో ఎరోమాటిక్ హైడ్రోకార్బన్ ఏది?

1) మీథేన్ 2) బెంజీన్ 3) ప్రోపేన్ 4) బ్యూటేన్

**195.** కిందివాటిలో మెండలీవ్ ఆవర్తన పట్టికకు ఆధారం?

1) పరమాణు భారం 2) పరమాణు సంఖ్య

3) పరమాణు వ్యాసార్ధం 4) పరమాణు ఘనపరిమాణం

**196.** భారత జాతీయ కాంగ్రెస్‌ను ఏ గవర్నర్ జనరల్ కాలంలో రూపొందించారు?

1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ బెంటింక్ 3) లార్డ్ డఫ్రిన్ 4) లార్డ్ కర్జన్

**197.** మన రాజ్యాంగ పరిషత్తుకు ఎవరు అధ్యక్షత వహించారు?

1) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 2) జవహర్‌లాల్ నెహ్రూ

3) డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ 4) కె.ఎం. మున్షీ

**198.** సబ్బు తయారీలో వచ్చే ఉపోత్పాదితం?

1) ఆల్డిహైడ్ 2) డిటర్జెంట్ 3) గ్లిసరాల్ 4) ఏదీకాదు

**199.** వజ్రంలోని రసాయన బంధం యొక్క స్వభావం

1) సంయోజనీయ బంధం 2) సమన్వయ బంధం

3) అయానిక బంధం 4) లోహాత్మక బంధం

**200.** మానవ అభివృద్ధి సూచీని విడుదల చేసే సంస్థ?

1) ఐబీఆర్‌డీ 2) ఐఎమ్‌ఎఫ్ 3) యుఎన్‌డీపీ 4) ఎఫ్ఏవో

**సమాధానాలు**

**1–1; 2–4; 3–3; 4–3; 5–3; 6–2; 7–2; 8–1; 9–3; 10–3; 11–2; 12–3; 13–3; 14–4; 15–3; 16–2; 17–2; 18–1; 19–1; 20–2; 21–2; 22–3; 23–2; 24–3; 25–2; 26–2; 27–2; 28–4; 29–2; 30–4; 31–4; 32–2; 33–1; 34–2; 35–1; 36–3; 37–3; 38–4; 39–3; 40–3; 41–2; 42–3; 43–3; 44–4; 45–4; 46–3; 47–4; 48–3; 49–1; 50–2; 51–2; 52–2; 53–2; 54–1; 55–4; 56–2; 57–2; 58–2; 59–2; 60–3; 61–3; 62–2; 63–2; 64–3; 65–4; 66–2; 67–3; 68–3; 69–1; 70–3; 71–3; 72–1; 73–3; 74–3; 75–4; 76–1; 77–4; 78–4; 79–3; 80–4; 81–3; 82–3; 83–2; 84–1; 85–3; 86–3; 87–2; 88–1; 89–2; 90–4; 91–2; 92–2; 93–4; 94–1; 95–1; 96–1; 97–4; 98–1; 99–3; 100–4; 101–2; 102–1; 103–2; 104–2; 105–3; 106–2; 107–2; 108–3; 109–4; 110–1; 111–3; 112–2; 113–4; 114–2; 115–3; 116–1; 117–3; 118–3; 119–3; 120–4; 121–2; 122–2; 123–2; 124–3; 125–2; 126–3; 127–3; 128–2; 129–2; 130–3; 131–2; 132–4; 133–1; 134–1; 135–3; 136–3; 137–2; 138–3; 139–3; 140–3; 141–2; 142–4; 143–3; 144–3; 145–4; 146–2; 147–3; 148–3; 149–2; 150–1; 151–4; 152–3; 153–1; 154–2; 155–3; 156–3; 157–2; 158–3; 159–3; 160–2; 161–4; 162–3; 163–3; 164–4; 165–4; 166–1; 167–2; 168–3; 169–1; 170–3; 171–2; 172–2; 173–4; 174–3; 175–2; 176–3; 177–2; 178–3; 179–1; 180–4; 181–2; 182–2; 183–2; 184–3; 185–3; 186–3; 187–3; 188–1; 189–1; 190–4; 191–1; 192–3; 193–2; 194–2; 195–1; 196–3; 197–3; 198–3; 199–1; 200–3.**